"**ఇదుగోనయ్యా**, రామారావూ! ఇప్పుడు పది గంటల పైన పది నిముషా లైంది. నువ్వు ఎన్నింటికి ఆఫీసుకు రావాలో తెలుసా!"

"తెలుసు, సార్!"

"తెలి ీన, మరి లేటెందుకు వచ్చావ్?"

"ఇంటి దగ్గర రోజూ లాగానే ఇవ్వాళా ఏడున్న రకే బయల్దేరానండి!"

"బయల్దేరితే...?"

"రోజూ లాగానే దిల్‌షుక్‌నగర్ డిపోముందు ఏడూ నలభైకి బ సెక్కానండి—ఎ.పి.ఎ ెస.ఆర్ .టి. ీన!"

"ఎక్కి..."

"రోజూ లాగానే చివరి కార్నర్ ీఎట్లో కిటికీ పక్కగా కూర్చున్నానండీ!"

"పది నిముషాలు లేటు వచ్చావూ అంటున్నా ను. ను వ్వెక్కడ కూర్చుంటే నాకేం? లే టొచ్చి నందుకు సంజాయిషీ చెప్పు! అవునూ...హెడ్డా ఫీసు లెటర్‌కు రిప్లయ్ ఏమైంది?"

"ఏ హెడ్డాఫీసు లెటరండీ?"

"ఎన్ని హెడ్డాఫీసు లున్నాయేం మనకు? ఢిల్లీ ఆఫీసు... జోషీ వ్రా ిసిన డీవో లెటర్‌కు డీవో రిప్లయ్. నన్ను వి ిసిగించక రిప్లయ్ సంగతి చెప్పు!"


"సారూ! రిప్లయి రాద్దామని కూర్చున్నానండ ...అప్పుడే కలకత్తా నుండి టెలెక్స్ వచ్చిందండీ!"

"వ స్తే?"

"వచ్చిందాండీ! ఢిల్లీ ఆఫీసునుంచి డీవో కదా ...కలకత్తాది టెలెక్స్ కదా. టెలెక్స్‌కు టెలెక్స్ కొట్టా లి కదా అని...ఆ పాత ఫైలు కోసం రికార్డు రూమ్‌కి

# డిసిప్లిన్

పి.ఎస్. నారాయణ



"స్లిప్ రాసి రికార్డు కీపరు అవధాని కోసరం వెతకడం మొదలెట్టానండీ!"

"అవధాని కోసరం వెతికే దానికంటే ను వ్వెళ్ళి తెచ్చుకుంటే తొందరగా వచ్చేది!"

"సాయంత్రం అయిదయిం దాకా ఎంత వెదికి నా అవధాని దొరక్కపోయేటప్పటికి నాకూ అదే అనిపించిందండీ!"

"డీవోకి రిప్లయి వెళ్ళలేదు... టెలెక్సూ వెళ్ళలేదు. ఇక లేటూ వచ్చావు...అర రోజు సెలవు రాసి ఇవ్వు!"

"అన్యాయమండి. లేటు వచ్చింది పది నిముషాలు!"

"ఈ నెలలో గడిచిన ఇరవై రోజుల్లో ఇది పదోసారి!"

"క్షమించాలి. ఇది ఏడోసారే, సార్! అయినా, బస్సు లేటు వచ్చింది...నే నయితే ఏడూ నలభైకే నా మామూలు సీట్లో కూర్చున్నాను, సార్!"

"బోడి మామూలు సీటు సంగతి ఎవడి క్కావాలయ్యా... లేటు రావడం క్రమశిక్షణకు విరుద్ధం...నేను అంగీకరించను!"

"నేనూ అంతేనండి. ఆలస్యం నాకూ పనికిరాదండి...అందుకే ఏడూ నలభైకే ఎట్టి పరిస్థితులలోనూ దిల్‌షుక్‌నగర్ బస్సు డిపో ముందు...ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. బస్సులో చివర మామూలు సీటులో..."

"నో...నో...నో...నా కనవసరం అదంతా ...ముందు నువ్వు లెటర్ రాసివ్వు!"

"మరోసారి ఆలోచించండి, సార్!"

"సేల్స్ రిటర్న్స్ ఎప్పుడు వెళుతుంది...ఇవ్వాళ శుక్రవారం అని తెలుసు గదా!"

"ఇవ్వాళే గదా, సార్, డ్యూ...!"

"ఇవాళంటే నువ్వేం చేయాలి. నిన్ననే రెడీ చేసి అట్టే పెట్టాలి. నా సంతకం తీసుకోవాలి. సాయంత్రంలోగా ఆబిడ్స్ జి.పి.ఓ.లో రికార్డెడ్ పోస్టులో పంపించివేయాలి."

"వెళ్ళిపోతుందండి!"

"నేను సంతకం పెట్టకపోయినానా!"

"మీరు సంతకం పెడతారండీ!"

"నేను చూడకుండానేనా?"

"చూస్తారు కదండీ!"

"ఇంకెప్పుడు నా బొంద. ఇప్పుడు పదకొండు గంట లవుతున్నది!"

"ఇంకొక్క అరగంటలో పట్టుకు వస్తానండి!"

"లేవబోకు...లే టొచ్చినందుకు ఎక్స్‌ప్లనేషన్ రాసి, అర రోజు సెలవు చీటీ కలిపి నా ముందు పెట్టి మరీ వెళ్ళు.

"మరోసారి అన్యాయం అని చెబుతున్నాను. సార్!"

"నీ కిది ఏడోసా రయ్యా నువ్వన్నట్లే...నేను సర్వీసులో జేరిన మూడో సంవత్సరంలో ఏమయిందో తెలుసా!"

"అప్పటికి నేను పుట్టలేదు కదండీ!"

"అందుకే చెబుతున్నాను విను...హిగ్గిన్స్ అని ఏరియా మేనేజర్ ఉండేవాడు...ముండాకొడుకు! ఇరవై నాలుగు గంటలూ రమ్ములో మునిగి తేలుతుండేవాడు!"

"రమ్ము చవకా అండి?"

"చవకా, పాడా...దొరగారిది కంపెనీ ఖర్చు...రమ్ము త్రాగుతాడు...రమ్ములో స్నానం చేస్తాడు... వాడిదేంపోయింది...ఒకరోజు నేను పది నిముషాలు లేటుగా వచ్చాను. నేను వచ్చేటప్పటికే దొరవారు గుర్రం మీద టింగ్ రంగా అంటూ స్వారీ చేస్తున్నారు. అటెండెన్స్ రిజిస్టరు సరిగ్గా టైముకు లోపలకు వెళ్ళిపోతుంది. అది ఆయన ముందుంటుంది. లోపలకు వెళ్ళి సంతకం పెట్టాలి... సింహం బోనులోకి వెళ్ళే లేడి పిల్లలా అయింది నా పని. ఏం చేయాలో తోచడంలేదు. లోపలకు వెళ్ళాలంటే భయం...వెళ్ళకపోతే పెడదామన్నా సెలవు లేదు...సంవత్సరం ఆఖరు!"

"నేనయితే ఏం చేసేవాడినో తెలుసా అండి ...ఒక రమ్ము బాటిల్ కొనుక్కువెళ్ళి అయ్యగారి ముందు పెట్టి నమస్కారం కొట్టి కాలరెత్తుకుని మరీ అటెండెన్సు రిజిస్టరులో సంతకం పెట్టి వచ్చేవాడిని!"


"నేను అలా చేయలేదు!"

"భయంతో అలాంటి ఆలోచన వచ్చి ఉండదు లేండి!"

"అబ్బే...దేనికదే...బుర్రను చురకత్తిలా ఉపయోగించాను...!"

"ఏం చేశారు, సార్!"

"దొరసానిగారు రెండు కోళ్ళు కోయించుకు రమ్మన్నారు కదా నిన్న సాయంత్రం...మీరు పటించుకు వెళ్ళారా, లేదా అన్నాను. 'అధికంగా మాట్లాడబోకు...అమ్మగార్ని గుర్తు చేయబోకు...అ



daCunha/AS/27/84/TL

అటెండెన్సు రిజిస్టరులో సంతకం పెట్టి వెళ్ళి సాయంత్రం వరకూ కనపడబోకు...' అన్నారు అంత మత్తులోనూ అదిరిపోతూ!"

"అదేమిటి?"

"అంతే గదా మరి...ఆమె పేరు చెపితే ఆ వీధిలో వాళ్ళే మంచినీళ్ళు త్రాగరు...ఇక ఆయన గా రెంత...కుక్కిన పేనే!"

"వస్తాను, సార్!"

"వస్తానేమిటి?...సంజాయిషీ!"

"రెండు కోళ్ళు తెస్తాను, సార్!"

"నేను కావాలన్నానా!"

"నేనే అలా అనుకున్నాను, సార్!"

"బుద్ధి లేదుటయ్యా...నేను లంచగొండినా? కోళ్ళు తె స్తే నిన్ను సంతకం పెట్టేయమంటా ననుకుంటున్నావటయ్యా!"

"క్షమించండి, సార్! ఆకలవుతున్నది. లంచ్ టైమ్...బైటకు వెళ్ళి వస్తాను!"

** ** **

"టెలెక్సా...డీవోనా... సేల్సు రిటర్నా?"

"ఆలస్యంగా వచ్చినందుకు సంజాయిషీ వ్రాసి ఇవ్వు ముందు!"

"అబ్బా...మీకు సంజాయిషీయే కావాలా? ఇంకా ఆఫీసు పేపర్లేం అటెండ్ అవ్వఖ్ఖర్లేదా?"

"ముందు సంజాయిషీ కావాలయ్యా!"

"హెడ్డాఫీసుకు రిప్లయి వెళ్ళకపోతే వాళ్ళు సంజాయిషీ అడుగుతారండి! ఆ సంజాయిషీ ముందు నా సంజాయిషీ ఎంత,సార్, బోడి సంజాయిషీ!"

"చేసిన తప్పుకు ఎదురుకూడా తిరుగుతున్నావు. చార్జీషీటు ఇవ్వాల్సి వస్తుంది."

"ఇవ్వండి."

"ఇవ్వమంటావా?"

"ఇంకా ఆలశ్యం దేనికి!"

"ఒకసారి ఇచ్చిం తరువాత ఎట్టి పరిస్థితుల లోనూ వెనక్కు తిరిగి తీసుకోవడం జరగదు!"

"వెనక్కు తీసుకోమని అడుగుతా ననుకుంటున్నారా?"

"అడుగుతావేమో నని!"

"అడిగితే చెప్పుచ్చుకుకొట్టండి. దిల్‌సుక్‌నగర్ బస్ స్టాపులో..."

"స్టాప్...స్టాపిట్...సంజాయిషీ ఇవ్వనంటావు... అంతే గదా!"

"అక్కరాలా..."

"ఆలశ్యంగా రావటమే గాకుండా ఎదురుగూడా తిరుగుతున్నా వన్న మాట!"

"బ్రతిమిలాడినా వినకపోతే ఏం చేయాలి మరి!"

"నేనూ మంచిగానే చెబుతున్నాను గదా...ఎదో రాసివ్వు అని...నిన్ను వదిలే స్తే నలుగురు ముందూ నేను చులకనయిపోను టయ్యా!"


"నాకు తెలీవండి అవన్నీ!"

"మా బాబువిగదూ...నా సెలవంత లేదు నీ సర్వీసు...నేను చెప్పిన మాట విను!"

"అంటే మీ మాట నలుగురూ వినటంకోసం నేను సంజాయిషీ వ్రాసి ఇవ్వాలా?"

"డిసిప్లిన్ అయ్యా...ఆఫీసు డిసిప్లిన్...తప్పదు!"

"నే నివ్వనండీ...కావాలంటే నన్ను అండమాన్సుకు ట్రాన్స్ఫర్ చేయించండి...అంతే!"



"చూడు,రామారావు!నీకు పెళ్ళయింది...ఇవ్వాళో,రేపో తండ్రివి కాబోతున్నావు.ఉద్యోగం ఊడితే ఏం చేస్తావయ్యా?"

"పది నిముషాలు ఆలశ్యంగా వ స్తేనే ఊడే ఉద్యోగం ఏం ఉద్యోగమండి...బోడి ఉద్యోగం...నాకేం భయం లేదు!"

"అబ్బా...చంపుతున్నావు గదయ్యా! ఆగాగు ...టెలిఫోన్ మ్రోగుతోంది... హెడ్డాఫీసునుంచి కాదు గదా...ఆఁ...హల్లో...అవును...నేను రామనాథాన్ని...హెడ్ క్లర్క్‌నే మాట్లాడుతున్నాను...జోషీగారా ...అయ్యో బాబాయ్! నమస్కారం...డీవోస ...అందిందండి...రిప్లయిగూడా రెడీ అయిపోతున్నది...అంతా తయారయింది...రామారావని చాకు లాంటి కుర్రాడులేండి...తయారు చేస్తున్నాడు రిప్లయి...అవుట్ టు డే అని వ్రాసి ఇవాళే పోస్టు డబ్బాలో వే సేస్తాను గదా...ఇవ్వాళ పోస్టు చేయకపోతే సంజాయిషీ ఇవ్వాలా...అబ్బే ఎందుకండి ...రిప్లయి ఇస్తాగా...ఓకే...ఓకే...నమస్కారమండి ...ఉంటా...మొన్న ఫోను చేసినప్పుడు మీ అబ్బాయికి జలుబు చేసి ఒకటే తుమ్ములు తుమ్ముతున్నాడు గదా, ఇప్పుడు తగ్గిందా...బాగుంది...చాలా బాగుంది...ఎంత మాట...ఉంటాను!! అమ్మమ్మ లమ్డీకొడుకు!నాకు చార్జీషీటు ఇస్తానంటాడా..."

"ఏఁవిటి, సార్, ఫోన్లో చాలా సేపు మాట్లాడినట్లున్నారు!"

"అవునయ్యా! డివోకి రిప్లయి రాకపోతే నేను సంజాయిషీ ఇవ్వాలట, త్వరగా తయారుచేయి, నాయినా...పర్సనల్ మేనేజర్ చంద్రశేఖరం వచ్చి రాయల్ హొటల్లో దిగాడుట...ఓ పావుగంటలో పలకరించి వస్తాను గాని...రిప్లయి తయారుచేసి ఉంచు!"

"ఆలస్యంగా వచ్చినందుకు..."

"అది తరువాత చూద్దాంలే కాని...ముందు ఇది తయారుచేయి...లేకపోతే నాకు చార్జీషీటు వచ్చేలా ఉన్నది!"

** ** **

"కంగ్రాచులేషన్స్, రామారావ్! నిన్ను బొంబయి వేశారు...ఇదుగో ఆర్డరు! ఇక ఆ మహానగరంలో ఓ వెలుగు వెలగవచ్చు...ఆ అదృష్టం అందరికీ రావద్దు..దేనికైనా ఉండాలయ్యా గీత..."

"స్టాప్...స్టాపిట్, సార్...ఆపండి!"

"ఏమైంది! అలా జుట్టు పీక్కుంటా వేమిటి? ఆగవయ్యా, బాబు,ఆగు!"

"మీ డీవోకి రిప్లయి ఇస్తాన్,సార్...టెలెక్సుకి రిపయి పెడతాన్, సార్... సేల్సు లెటర్‌ని అయిదు నిముషాలలో ఇస్తాను, సార్...ఇంకా లేటుగా వచ్చి నందుకు ఫుల్ డే కాజువల్ లీవ్ ఇవ్వమన్నా ఇస్తాను, సార్!"

"ఏఁవిటయ్యా...ఏఁమైంది...నువ్వు కూర్చో ముందు...నువ్వు బొంబాయి వెళుతున్న సంతోషంలో అవి చేయలేకపోయినా ఫరవాలేదులే...సుబ్బారావుకు చేతనవు కదా...అతడి చేత చేయిస్తాను!"

"నన్ను క్షమించండి, సార్! ఆటో తీసుకువస్తాను. రాయల్ హొటల్‌కు వెళ్దాం పదండి, సార్! అక్కడే మీ ఇద్దరి కాళ్ళూ ఎవ్వరూ చూడకుండా ఒక్కసారే పట్టుకుంటాను, సార్!"

"బొంబాయి బాగుంటుందయ్యా. నువ్వు అండమాన్స్‌కైనా వెళతానంటివి కదా. అందుకే చంద్రశేఖరం బొంబాయికి అర్జంటుగా ఓ మంచి మనిషి కావాలీ అంటే...నిన్ను మించినవాడు ఇంకెవరు ఉన్నారులే అని చెప్పేశాను. వెంటనే డిక్టేషన్ ఇవ్వటం, స్టెనో టైప్ చేయటం...ఆయన సంతకం పెట్టి నా చేతికి ఇవ్వటం జరిగిపోయినయి!"

"చెప్పండి, సార్! రాయల్ హొటల్ దాకా అఖ్ఖర్లేదు...హాల్లో ఎవ్వరూ లేరు, మీ కాళ్ళు పట్టుకోమంటారా!"

"బొంబాయి బాగుంటుందయ్యా. అండమాన్స్ కంటే...సంతోషించక..."

"సంతోషమానా బొంద...బుద్ధి గడ్డి తిని మీతో పెట్టుకున్నాను పేచీ...నిజానికి దిల్‌షుక్ నగంలో..."

"రామారావు బాబూ!నే నేం చేయలేదయ్యా. నన్నెందుకంటావ్...చంద్రశేఖరంగారే ఎఫిషియంట్ మనిషి కావాలీ అన్నారు...నువ్వు నాకు నచ్చావ్. నీ పేరు చెప్పాను!"

"బుద్ధొచ్చిం దన్నానా...వెళ్దాం పదండి, సార్! ఆయన దగ్గరికి!"

"ముందు ఆ రిటర్న్స...రిప్లయి పూర్తి చేయి ఆలోచిద్దాం!"

** ** **

"ఇవుగోండి, సార్,అన్నీ రెడీ...సంతకాలు పెట్టండి...జిపీవోలో పోస్టు చేసి మరీ వస్తాను!"

"నువ్వఖ్ఖర్లేదులే... నేను వేస్తాను ఇవ్వు!"

"ఫరవాలేదు, సార్! ఎవరిదన్నా సైకిల్ తీసుకు వెళ్ళి వస్తాను!"

"వద్దుగాని ఇవ్వవయ్యా...అవునూ! నిజంగా జోషీయే ఢిల్లీనుంచి నన్ను తిడుతూ ఫోను చేశాడంటావా...నా కెందుకో అనుమానంగా ఉందయ్యా!"

"అయ్యా! చచ్చిన పామును ఇంకా చంపదు ...మా ఫ్రెండ్ పక్క బిల్డింగ్‌లోనుంచి చేశాడు...సరేనా! ఒప్పుకుంటున్నా గదా...రాయల్ హొటల్‌కి వెళ్దాం పదండి, సార్...ఇదుగో ఆటో పిలుచుకు వస్తా!"

"ఆగు,నాయనా,రామారావు! నాకు తెలుసు. జోషి చేయలేదని ఫోను. అందుకే ఇక్కడికి రాని చంద్రశేఖరాన్ని కూడా వచ్చినట్లుగా చేసి పక్క బిల్డింగ్‌లోనుంచే నీ ట్రాన్స్ఫర్ ఆర్డర్సుగూడా నేనే టైప్ చేసి తెచ్చా!" ★